ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Wednesday, February 10th, 2010

# అలరించిన లాస్య - 2010





వేర్వేరు కళాశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

బెంగళూరు, ఫిబ్రవరి 9 (న్యూస్‌టుడే): జైన్ విశ్వ విద్యాలయం లాస్య-2010 పేరిట నిమ్హాన్స్ ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవాలు విజయవంతమయ్యాయి. ఈ పోటీల్లో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 35 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. నగరంలోని ఆర్.వి., విజయ, సెయింట్ జోసెఫ్స్, ఎం.ఇ.ఎస్., జ్యోతి నివాస్, క్రైస్ట్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆల్ట్రా వైలెట్ రే డ్యాన్స్, వీధి నృత్యం, పాశ్చాత్య నృత్యాలు, సంగీతం, నాటకాలు, భాంగ్రా, పాప్ తదితరాలను విద్యార్థులు ప్రదర్శించారు. భవానీపుర కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో 197 పాయింట్లు సాధించి మొదటి స్థానాన్ని కైవశం చేసుకున్నారు. రెండవ స్థానంలో నిలచిన ఎ.సి.సి. కళాశాల సాధించిన పాయింట్లు 82. క్రైస్ట్ కళాశాల 75 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. క్విజ్, పాటల పోటీలు, క్రాస్‌ఓవర్, ఫ్యాషన్ డిజైనింగ్, నృత్యం తదితరాలను పోటీల్లో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.